**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర్ నారాయణ**

**సి.ఏం.ఏ.నెం.113/2015 లో/మరియు సి.ఎమ్.ఎ.ఎం.పి.నెం.1519/2015**

**తీర్పు:**

( గౌరవ న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి గారిచే వెలువరించబడెను )

సీనియర్ సివిల్ జడ్జి, తాడేపల్లి గూడెం వారు హెచ్.ఎం.ఒ.పి. నెం.9/2014 కేసులో, తేది.05-09-2014 నాడు జారీ చేసిన ఉత్తర్వు వలన , వ్యధ చెందుటచే, హిందూ వివాహ చట్టము 1955లోని విభాగము 28 క్రింద ఈ అప్పీలు దాఖలు చేసిరి.

హిందూ, వివాహ చట్టములోని విభాగము 13(1) (ఐఎ) మరియు (ఐబి) క్రింద అప్పీలుదారు – భర్త, ప్రతివాది-భార్యకు వ్యతిరేకముగా పైన చెప్పిన ఓ.పి.ని దాఖలు చేసి, విడాకులు మంజూరు చేయవలెనని కోరెను. క్రింది కోర్టు వారు అట్టి ఓ.పి.ని కొట్టివేస్తూ, తేది.05-09-2014 నాడు వివాదాస్పద ఉత్తర్వును జారీ చేయగా, దానిని వ్యతిరేకిస్తూ ప్రస్తుత అప్పీలు దాఖలు చేసిరి.

అప్పీలు విచారణ కొరకు ఉండగా, సి.పి.సి.లోని ఆర్డర్ XXIII నిబంధన 3 క్రింద కక్షిదారులు సి.ఎం.ఎ.ఎం.పి.సంఖ్య.1519/2015ను దాఖలు చేసిరి. దానిలో వారి రాజీకి సంబంధించిన షరతులను రికార్డు చేసి, కక్షిదారుల మధ్య జరిగిన వివాహమును రద్దు చేయాలని, పిటిషనుకు జత చేసిన రాజీ మెమో ప్రకారము అప్పీలును ఆమోదించాలని కొరిరి.

పిటిషనకు మద్దతుగా వేసిన ప్రమాణ పత్రములో, ఈ విధముగా పేర్కొనిరి పెద్ద మనుషులు మరియు శ్రేయోభిలాషులు జోక్యముతో కక్షిదారుల మధ్య గల వివాదము సమసిపోయెను. మరియు షరతులకు లోబడి పరిష్కరించబడినది. కావున,రాజీ మెమో పిటిషనుకు జత చేసి కక్షిదారులు వారి వివాహము రద్దు పరచుటకు సమ్మతించిరి మరియు అప్పీలు దారుడు శాశ్వత భరణముగా రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు) ప్రతివాదికి చెల్లించుటకు అంగీకరించెను.

వారు కోరిన విధముగానే, పైన చెప్పబడిన కారణాల చేత, సి.ఎం.ఎ. ఎం.పి. నెం. 1519/2015 ఆమోదించబడెను. ఫలితముగా అప్పీలును ఆమోదిస్తూ తేదీ.05-09-2014 నాడు ఇచ్చిన ఉత్తర్వును కొట్టి వేస్తూ, అప్పీలు దారుడు, ప్రతివాదుల వివాహమును వారి రాజీ మెమోలోని షరతుల ప్రకారము రద్దు చేసిరి. రాజీ మెమో డిక్రీలో భాగమై ఉండును.

ఈ అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే, అవి కూడా పరిష్కరించబడెను. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

**ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి**

**ఎ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి**

28 సెప్టెంబర్, 2015